





# Strong security arrangements for IPL-2023 cricket : Commissioner DS Chauhan

**(Capital Information)**

**Hyderabad**, Mar 2 : Rachakonda Commissioner DS Chauhan IPS held a review meeting with Sunrisers management at the Commissioner's office in Nered Met about the arrangements for the upcoming IPL - 2023 Cricket.

The officials were directed to take all necessary security precautions for the matches to be held under the jurisdiction of Rachakonda Commissionerate, to make strong security arrangements and to ensure that the spectators are not inconvenienced. The management team was advised to ensure that there is no confusion in the distribution of tickets.

Sunrisers CEO Shanmugam along with DCP Malkaj Giri Janaki IPS, ACP Naresh Reddy, Uppal Inspector and others participated in this program.

# Foolproof security must for IPL: CP

PNS ■ HYDERABAD

There should be foolproof security arrangements for the upcoming IPL-2023 matches, said Rachakonda Commissioner of Police DS Chauhan.

Chauhan held a review meeting with representatives of Sunrisers-Hyderabad, regarding the arrangements for the upcoming IPL-2023 cricket tournament at the Commissioner's office in Neredmet. The Commissioner directed the officials to take all the required security precautions for the matches to be held under the jurisdiction of Rachakonda Commissionerate. The CP also instructed the officers to ensure that the spectators are not inconvenienced. The IPL management team has been advised to ensure that there is no confusion in the distribution of tickets.



# ఐపీఎల్‌కు పటిష్ట బందోబస్తు

## సన్‌రైజర్స్ యాజమాన్యంతో రాచకొండ సీపీ చౌహాన్ సమావేశం




సిటీబ్యూరో, మార్చి 2 (నమస్తే తెలంగాణ) : ఐపీఎల్-2023 క్రికెట్ నిర్వహణకు సంబంధించి పోలీసు విభాగం తరఫున పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. గురువారం సన్ రైజర్స్ యాజమాన్యంతో సీపీ భద్రతకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాచకొండ పరిధిలో జరుగనున్న మ్యాచ్‌ల నిర్వహణకు అవసరమైన సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు టికెట్ల పంపిణీ విషయంలో ఎలాంటి గందరగోళం లేకుండా చూడాలని సీపీ సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ సీపీ సత్యనారాయణ, మల్కాజిగిరి డీసీపీ జానకి, ఏసీపీ నరేష్‌రెడ్డితో పాటు సన్‌రైజర్స్ సీఈఓ షణ్ముగం పాల్గొన్నారు.

# ఐపిఎల్‌కు పటిష్టమైన భద్రత

## సన్‌రైజర్స్ యాజమాన్యంతో రాచకొండ సిపి భేటీ



**మన తెలంగాణ/సిటీబ్యూరో:** ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌లకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేస్తున్నామని రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ అన్నారు. ఐపిఎల్ 2023 క్రికెట్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సన్‌రైజర్స్ యాజమాన్యంతో రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిపి డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ మ్యాచ్‌ల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, భద్రత పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. టికెట్ల పంపిణీలో ఎలాంటి గందరగోళం లేకుండా చూడాలని నిర్వహణ బృందానికి సూచించారు. సమావేశంలో సన్‌రైజర్స్ సిఈఓ షణ్ముగం, డిసిపి గిరి జానకి, ఏసిపి సురేష్‌రెడ్డి, ఉప్పల్ ఇన్స్‌పెక్టర్ గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్‌కు భద్రత కట్టుదిట్టం

## రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ఐపీఎల్-2023 క్రికెట్ మ్యాచ్‌లకు భద్రత కట్టుదిట్టం చేస్తామని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. త్వరలో ప్రారంభం కానున్న ఐపీఎల్ - 2023 క్రికెట్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై గురువారం సన్ రైజర్స్ యాజమాన్యంతో సీపీ సమీక్షా సమావేశాన్ని నేరెడ్‌మెట్‌లోని సీపీ కార్యాలయంలో నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న మ్యాచ్‌ల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను సీపీ ఆదేశించారు. ముఖ్యంగా క్రికెట్ మ్యాచ్‌లను తిలకించేందుకు వేల సంఖ్యలో వచ్చే అభిమానులు, ప్రేక్షకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని నిర్వహణ బందానికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు సీపీ వీ.సత్యనారాయణతో పాటు సన్‌రైజర్స్ సీఈఓ షణ్ముగం, డీసీపీ జానకి, ఏసీపీ నరేష్ రెడ్డి, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ గోవింద్ రెడ్డి పాల్గొన్నారు.

